173) దేసాక్షి

ప|| మాపులే మరణములు రేపులే మరణములు | చాపలాలు మాని విష్ణు శరణము మనసా ||

చ|| చాలునంటే ఇంచుకంతె చాలును జన్మమునకు | చాలకున్న లోకమెల్ల జాలదు |
వీలినయీయాయాసా వెఱ్ఱివానిచేతిరాయి | చాలునింక హరినిట్టె శరణను జీవుడా ||

చ|| పాఱకున్న పసిబాలై బడలదుమనసు | పాఱితే జవ్వనమున బట్టరాదు |
మీఱిన నీరుకొద్దిదామెర యింతె యెంచి చూడ | జాఱవిడిచి దేవుని శరణను జీవుడా ||

చ|| సేయకున్న గర్మము శ్రీపతిసేవనే వుండు | సేయబోతే గాలమెల్లా సేనాసేన |
వోయయ్య యిది యెల్లా వుమినాకి చవుచూచుటలు | చాయల శ్రీవేంకటేశు శరణను జీవుడా ||